# 'ఎప్‌సెట్'లో మెరిశారు..

## ఉత్తమ ర్యాంకులతో ప్రైవేట్ కళాశాలల హవా

ఖమ్మం అర్బన్, మే 11: కన్నవారి కలలు నిజం చేయాలంటే చదువొక్కటే మార్గమని భావించారు. పేదరికాన్ని, కష్టాన్ని జయించాలని నిర్ణయించుకున్నారు. జీవితానికో లక్ష్యం నిర్దేశించుకున్నారు. రేయింబవళ్లు శ్రమించారు. అలసట మరిచారు. పుస్తకాలతో స్నేహం చేశారు. ర్యాంకుల తోటలో విరబూశారు. ఆదివారం విడుదలైన ఎప్‌సెట్-25 ఫలితాల్లో ఖమ్మంలోని ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులతో సత్తా చాటినట్లు ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రకటించాయి.

### శ్రీచైతన్య..



శ్రీచైతన్య విద్యార్థులతో యాజమాన్య బాధ్యులు

తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగురవేసినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. కుషాల్-28, నిషాంత్-61, దుర్గా-222, సాయితేజ-253, శివాని వాగ్దేవి-301, రిషిత-321, జోష్నవ్‌కుమార్-334, సాయివిద్యవర్షిత-423, సాయిప్రణవి-491, హాసిని-575 ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 500లోపు 9 ర్యాంకులు, వెయ్యిలోపు 15 మంది ర్యాంకులు, 2వేలలోపు 24 ర్యాంకులు, 5వేలలోపు 57 ర్యాంకులు, 10వేల లోపు 144వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. ఉత్తమ ర్యాంకులతో రాణించిన విద్యార్థులను కళాశాల అకడమిక్ డైరెక్టర్ మల్లెంపాటి సాయిగీతిక, డీజీఎం చేతన్‌మాధుర్, డీన్ వర్మ, కృష్ణ, ఏజీఎంలు చిట్టూరి బ్రహ్మం, ప్రకాశ్, జీ.గోపాలకృష్ణ, ప్రిన్సిపాళ్లు తదితరులు అభినందించారు.

### న్యూవిజన్..



న్యూవిజన్ విద్యార్థులతో యాజమాన్య బాధ్యులు

ఎప్‌సెట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారని న్యూవిజన్ కళాశాల చైర్మన్ చుంచు గోపాలకృష్ణ ప్రసాద్ తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో సంహిత-102, ఆకాంక్ష-109, శీతల్-110, ప్రణవ్-168, షణ్ముఖప్రియ-171, అనన్య-210, రోషిక్ మణిదీపక్-311, రోహన్ శ్రీహరి-456, కార్తీక్‌సాయి-492, వైష్ణవి-525, స్రవంత్-534, భవిష్య-583, రోహిత్-586వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 616 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 5వేలలోపు ర్యాంకులను 131 మంది, 10వేల లోపు ర్యాంకులను 184 మంది సాధించినట్లు చెప్పారు. బెస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులను న్యూవిజన్ విద్యాసంస్థల డైరెక్టర్ సీహెచ్ గోపిచంద్, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్, కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

### హార్వెస్ట్..



హార్వెస్ట్ విద్యార్థులతో యాజమాన్య బాధ్యులు

ఎప్‌సెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో తమ విద్యార్థులు సత్తా చాటారని ఖమ్మంలోని హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ తెలిపారు. తమ కళాశాల నుంచి 200 మంది విద్యార్థులు ఎప్‌సెట్‌కు హాజరుకాగా వారిలో 95 శాతం మంది అర్హత సాధించినట్లు చెప్పారు. సాయిచరణ్-77, సిద్ధార్థ్-193, రాఘవేంద్ర నవనీత్-265, శ్రీనివాస్ గౌతమ్‌రెడ్డి-336, నాగయశ్వంత్-448, వెంకటసాయివర్షిత్-724వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 5వేలలోపు 20 ర్యాంకులు, 10వేలలోపు 26 ర్యాంకులు, 20వేలలోపు 50 ర్యాంకులు వచ్చినట్లు చెప్పారు. బైపీసీలో రాణి ఉమాఅలేఖ్య-120, నయమంజలి-161, భార్గవి-202, అనిషముస్కాన్-232వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

### కృష్ణవేణి..



కృష్ణవేణి విద్యార్థులతో యాజమాన్య బాధ్యులు

తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానంలో నిలిచి విజయకేతనం ఎగురవేసినట్లు ఖమ్మం కృష్ణవేణి కళాశాల విద్యాసంస్థల అధిపతి యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. గీతికాశ్రీ-297, మణిచంద్రసాయి-558, కోమలి-969, సిరిమహాలక్ష్మి-974, మహేశ్‌బాబు-1,899, జ్యోత్స్న-2,317, భార్గవి-2,387, అబ్దుల్‌సమద్-2,548, వైష్ణవి-3,019, యశస్వి-3,182, ఇర్ఫాన్-3,291, సీతారామకృష్ణ-4,828వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. అత్యుత్తమ ర్యాంకుల సాధించిన విద్యార్థులను, సాధనకు కృషిచేసిన అధ్యాపకులను డైరెక్టర్లు గొల్లపూడి జగదీశ్, మాచవరపు కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ జీ.రామచందర్, వంశీ, నిరంజన్ అభినందించారు.

### రెజొనెన్స్..



రెజొనెన్స్ విద్యార్థులతో యాజమాన్య బాధ్యులు

ఎప్‌సెట్‌లో రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్ తెలిపారు. జాహ్నవి-961, బిందు-1,364, బీ.హన్సిక-1,842, జశ్వంత్-2,135, సుమంత్-2,615, నంద-3,016, ప్రేమ్‌సాయి-4,500, డీ.హాన్సిక-5,005, ఈశ్వర్ వెంకట్-5,034, మాధవి-5,855, మణిదీప్-6,632, ప్రసాద్-7,851, భగత్-8,135, ఉష్రశ్రీ-8,268, స్వాతి-8,328వ ర్యాంకులు సాధించి జిల్లా కీర్తిని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపినట్లు వివరించారు. విద్యార్థులను , అధ్యాపకులను డైరెక్టర్లు అభినందించారు. ప్రిన్సిపాళ్లు సతీశ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

### లిటిల్ ఫ్లవర్స్..



ఎప్‌సెట్‌లో ప్రతిభ కనబర్చిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల విద్యార్థులు

భద్రాచలం, మే 11: ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు భద్రాచలం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి రమేశ్‌బాబు, మాగంటి శ్రీనివాస వరప్రసాద్ బాబు తెలిపారు. ఇంజినీరింగ్‌లో గుడుమసు జ్యోత్స్న 5,955, మహ్మద్ సన తబుస్సుమ్ 7,283, దాట్ల దివ్యదర్శిని 10,067, కవురు జాహ్నవి 12,976, బాజీ మోక్షిత 14,998, తలబత్తుల ఎస్ఎస్‌హెచ్ వంశీధర్ 15,908వ ర్యాంకులు సాధించి ఉమ్మడి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు వివరించారు. అగ్రికల్చర్/ ఫార్మసీలో ఒంటెద్దు గ్లోరి 8,994, కుంజా సాయిపూజిత 12,673, దాసరి స్రావిక 17,611వ ర్యాంకులతో సత్తాచాటినట్లు చెప్పారు. ఇటవలి ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో ఉమ్మడి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిన తమ విద్యార్థులు తాజా ఎప్‌సెట్‌లోనూ ఉత్తమ ర్యాంకులు సాధించడం గర్వకారణమని అన్నారు.

## ఆస్పత్రుల్లో చల్లటి నీటి దానం..!

రామవరం, మే 11: అన్నదానం.. వస్త్రదానం చూశాం. ఇది.. చల్లటి నీటి దానం..! కొత్తగూడెం బూడిద గడ్డకు చెందిన మహ్మద్ ఇబ్రహీం.. వేసవిలో చల్లటి నీటి దానం కార్యక్రమాన్ని చేపట్టారు. రామవరం మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో 25, జిల్లా ప్రధాన ఆస్పత్రిలో 25 చొప్పున ప్రతి రోజూ 50 కూల్ వాటర్ క్యాన్ల నీటిని రోగులకు, వారి సహాయకులకు సరఫరా చేస్తున్నారు. నీటిని అందించేందుకు కొందరిని ఏర్పాటు చేశారు. చల్లటి నీటిని 'దానం' చేస్తున్న ఇబ్రహీంను అందరూ అభినందిస్తున్నారు.

## నేడు ఎంపీ పర్యటన

అశ్వారావుపేట, మే 11: ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం అశ్వారావుపేట మండలంలో పర్యటిస్తారని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పేరాయిగూడెం, చెన్నాపురం, కన్నాయిగూడెం గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చస్తారని పేర్కొన్నారు.తతతల

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

దమ్మపేట, మే 11: అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని పలువురిని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. నాయకులు తుమ్మ లక్ష్మణ్‌రావు, చీకటి శ్రీనివాసరావు, శ్రీపాద నాగు, మండవ సత్య, ఎల్లప్రోలు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

పాల్వంచ, మే 11: ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మెను కార్మికులంతా విజయవంతం చేయాలని కార్మిక నాయకులు కోరారు. కేటీపీఎస్ కాలనీ 327 యూనియన్ కార్యాలయంలో ఆదివారం కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో వారు మాట్లాడుతూ.. కార్మిక హక్కుల రక్షణకు ఈ సమ్మెను జయప్రదం చేయాల్సిన అవసరముందని అన్నారు. షేక్ అబ్దుల్ జలీల్, దొడ్డా రవి, మజీద్, కేశబోయిన కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం, మే 11: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేజ్ పిలుపునిచ్చారు. ఆదివారం భద్రాచలంలోని బండారు రామచందర్‌రావు భవన్‌లో అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమేష్ మాట్లాడారు. ఎంబీ.నర్సారెడ్డి, కొలగాని రమేశ్, నకిరికంటి నాగరాజు, సంద్ర భూపేందర్, గుమ్మడి నాగరాజు, వెంకటలక్ష్మి, శివకుమారి, రమ, చంటి, సంతోశ్, ముత్తయ్య, ప్రసాద్, రాము, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మాతృ దినోత్సవం

కొత్తగూడెం అర్బన్, మే 11: రామవరం సెంటర్‌లో ఆదివారం మాతృ దినోత్సవాన్ని స్థానికుడు జంజర్ల కృష్ణ నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రామవరం, మే 11: స్థానిక ఉన్నందాస్ గడ్డలో మాతృ దినోత్సవాన్ని మాజీ కౌన్సిలర్లు మునిగడప పద్మ, వెంకటేశ్వర్లు నిర్వహించారు. తల్లులను సన్మానించారు.

చుంచుపల్లి, మే 11: మాతృ దినోత్సవం సందర్భంగా బాల పర్యావరణ ప్రేమికుడు మూడు విశ్వామిత్ర చౌహాన్ మొక్క నాటాడు.

## హెవీ వాటర్‌ప్లాంట్‌లో మాక్ డ్రిల్

అశ్వాపురం, మే 11: మణుగూరులోని హెవీ వాటర్‌ప్లాంట్‌లో ఆదివారం అధికారులు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఆకస్మిక దాడి జరిగినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్యలపై మాక్‌డ్రిల్ ద్వారా అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అమిత్‌కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ అశోక్‌రెడ్డి, ఎస్సై మధుప్రసాద్, సీఐఎస్ఎఫ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఫర్నీచర్, వాటర్ ట్యాంక్ వితరణ

టేకులపల్లి, మే 11: హైదరాబాద్ (సీఎంఆర్ సెట్) స్ట్రీట్ కాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని సులానగర్ ప్రభుత్వ పాఠశాలకు ఫర్నీచర్, వాటర్ ట్యాంక్‌ను ఆదివారం ఎంఈవో జగన్‌కు అందజేశారు. ఉపాధ్యాయులు లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య, నిర్వాహకులు పూర్ణ, బల్లెం కీర్తనమాల, నికిత్, జయంత్, కెన్సీ, రాజి, ధీరజ్, సింధు, దీక్షిత ఆకాశ్, బల్లెం చిట్టిబాబు, బల్లెం కరుణ పాల్గొన్నారు.

## రేపు ఇల్లెందులో అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రదర్శన

ఇల్లెందు, మే 11: కేంద్రప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని మంగళవారం ఇల్లెందు పట్టణంలో జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని అఖిల పక్షం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఇపట్టణంలోని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఆ పార్టీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధు మాట్లాడారు. కేంద్రప్రభుత్వం కర్రెగుట్టలో కాల్పులను విరమించాలని,సైన్యాన్ని వెనక్కు రప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు సుదర్శన్ కోరి, దేవర కొండ శంకర్, నబి, ముద్రగడ వంశీ, సూర్ణపాక నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, మే 11: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు.

**అంకురార్పణ, ధ్వజప్రతిష్ఠ**

నర్సింహస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి అంకురార్పణ, ధ్వజప్రతిష్ఠను నిర్వహించారు. శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయం యోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజారోహణం నిర్వహించి ప్రతిష్ఠ చేశారు. అనంతరం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు గిరిజన దర్బార్

భద్రాచలం, మే 11: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఐటీడీఏలోని అన్నిశాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని, గిరిజనులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని పీవో తెలిపారు.

## మంగమ్మకు బీఆర్ఎస్ నాయకుల నివాళి

మణుగూరు టౌన్, మే 11: మండలంలోని దమ్మక్కపేటకు చెందిన బిల్లా సీతారామయ్య మాతృమూర్తి మంగమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం జరిగిన దశదిన కర్మలకు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో కుర్రి నాగేశ్వరరావు, కాంపెల్లి కనకేష్ పటేల్, నాయకులు అక్కి నర్సింహారావు, ఆవుల నర్సింహారావు, జావీద్ పాషా, వడ్లూరి రాంబాబు, తంతరపల్లి కృష్ణ, మడి స్వరూప, పెనుగొండ మహేశ్, గుండారపు మురళి, దరాజు వెంకటేశ్వర్లు, బత్తుల విజయ్, ఉప్పాక సత్యనారాయణ తదితలు ఉన్నారు.

## ఎప్‌సెట్‌లో గురుకుల విద్యార్థి ప్రతిభ



సాకేత్

అన్నపురెడ్డిపల్లి, మే 11: ఎప్‌సెట్‌లో స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల కళాశాల విద్యార్థి టి.సాకేత్ 85.72 మార్కులతో 1562వ ర్యాంక్ సాధించాడు. అతడిని కళాశాల ప్రత్యేకాధికారి బురాన్, అధ్యాపకులు అభినందించారు.

## రోడ్డు నిర్మాణం పూర్తికి రాస్తారోకో

దమ్మపేట రూరల్, మే 11: అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న డిమాండుతో మండలంలోని నల్లివారిగూడెం గ్రామస్తులు ఆదివారం పట్వారిగూడెం-సత్తుపల్లి రోడ్డుపై బైఠాయించారు. మండలంలోని నాగుపల్లి శివారులోగల నల్లివారిగూడెం గ్రామానికి 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేసింది. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ వెట్ మిక్స్ వేసి, అధికారులకు బిల్లు పంపారు. చేసిన పనికి బిల్లు ఇస్తే మిగతా పనులు పూర్తి చేయాలన్నది కాంట్రాక్టర్ ఆలోచన. బిల్లు పంపి ఏడాదిన్నర అవుతున్నది. ఇప్పటివరకూ చెల్లించకపోవడంతో వెట్ మిక్స్ వద్దనే రోడ్డు నిర్మాణం ఆగింది. పూర్తిగా రాళ్లమయంగా మారిన ఈ రోడ్డుపై రాకపోకలు నరకప్రాయంగా మారాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వారికి ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి నచ్చచెప్పి పంపించివేశారు.

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

మణుగూరు టౌన్, మే 11: హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దని మణుగూరు ఇన్‌చార్జి సీఐ వేల్పుల వెంకటేశ్వరరావు వాహనదారులకు సూచించారు. పట్టణ సమీపంలోని రథంగుట్ట అర్బన్ పార్కు వద్ద వాహనాలు తనిఖీ చేశారు. వాహనదారులకు హెల్మెట్ లేకపోవడంతో జరిగే అనర్థాలు, నష్టాలు, పరిణామాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీజీఎస్పీ సిబ్బంది, కానిస్టేబుల్ సారయ్య, రైటర్ పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడ అభివృద్ధిపై ఐటీసీ దృష్టి సారించాలి

బూర్గంపహాడ్, మే 11: ఐటీసీ పీఎస్‌పీడీ కర్మాగారం పారిశ్రామిక వాడ సారపాక అభివృద్ధిపై దృష్టి సారించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం అఖిలపక్షం నాయకులు ఐటీసీ హెచ్‌ఆర్ హెడ్ శ్యాంకిరణ్‌ను కలిసి సారపాకను అభివృద్ధి చేయాలంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఐటీసీ కర్మాగారం సారపాకలో ఉన్నా సవతి తల్లి ప్రేమచూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీసీ కర్మాగారం నుంచి వచ్చే వ్యర్థ జలాలను గోదావరిలో కలిపేందుకు సీఎస్ఆర్ నిధులు వినియోగిస్తున్నారంటూ ఆరోపించారు. ఐటీసీ గ్రామాభివృద్ధికి సహకరించకపోతే కర్మాగారం వద్ద నిరాహారదీక్షకు సైతం దిగుతామని అఖిలపక్షం నాయకులు హెచ్చరించారు. అఖిలపక్షం నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, కొనకంచి శ్రీనివాసరావు, తాళ్లూరు జగదీశ్వరరావు, బత్తుల వెంకటేశ్వర్లు, మోహనరెడ్డి, పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, కోట నాగిరెడ్డి, ముప్పా వెంకటేశ్వర్లు(లడ్డా), పేరాల శ్రీనివాసరావు, కనకమేడల హరిప్రసాద్, గాదె రామకోటిరెడ్డి పాల్గొన్నారు.

## కరకట్ట చెత్త డంపింగ్‌యార్డును తరలించాలి

భద్రాచలం, మే 11: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి దగ్గరలోని కరకట్టపై వేస్తూ డంపింగ్‌యార్డుగా మార్చారని దానిని వెంటనే తరలించాలని సీపీఎం ఆధ్వర్యంలో ముదిరాజ్‌బజార్, చప్టాదిగువ, రామాలయం పరిసర ప్రాంతాల ప్రజలు సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం చెత్తను తరలించే ట్రాక్టర్లను అడ్డుకుని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ.నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో సేకరించిన చెత్తను కరకట్టపై పోసి తగలబెట్టడంతో పొగకమ్ముకుని రామాలయం, కాలనీవైపు ప్రజలకు, రామాలయానికి వచ్చే భక్తులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు. డంపింగ్ యార్డును శాశ్వతంగా ఇక్కడి నుంచి తరలించాలన్నారు. కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించి డంపింగ్‌యార్డును ఇక్కడి నుంచి శివారు ప్రాంతానికి తరలించేలా చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నాయకులు బండారు శరత్‌బాబు, చుక్కా మాధవరావు, ధనలక్ష్మి, సీత, హైమావతి, రామలక్ష్మి, రమణ, సీతామహాలక్ష్మి, రమేష్, రాంబాబు, పిలకరెడ్డి, ఏసు, కళావతి పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

పినపాక, మే 11: ప్రభుత్వ అనుమతులు లేకుండా మండలంలో వాగులు, వంకలు, గోదావరి నది, భూముల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ అద్దంకి నరేష్ హెచ్చరించారు. ఆదివారం ఆయన పినపాకలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన తరువాతనే ఇసుక, మట్టి తోలకాలను జరుపుకోవాలన్నారు. ఇసుక అక్రమ తోలకాలను నియంత్రించేందుకు మండలంలో చెక్ పోస్టులు ఏర్పాటుచేసామన్నారు. నిబంధనలను అతిక్రమించిన యడల క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా ఇసుక, మట్టి అక్రమ రవాణా జరిగినట్లయితే రెవెన్యూ సిబ్బందికి తెలపాలని సూచించారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు పడతాయి

ఆళ్లపల్లి మే 11: క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, మానసిక ఉల్లాసం కలుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. మేడే సందర్భంగా సీపీఐ యూత్ ఆధ్వర్యంలో ముల్కపురి శేఖర్ స్మారకార్థం నిర్వహించిన రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానంలో ఆదివారం ఆయన పాల్గొని బహుమతులు అందజేశారు. గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, బూరుగడ్డ రాములు, రేసు ఎల్లయ్య, వాగబోయిన రమేశ్, కొమరం హనుమంతరా వు, నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, మాజీ జడ్పీటీసీ గొగ్గెల లక్ష్మి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే రహీం పాల్గొన్నారు.


## నూతన వధూవరులకు ఆశీస్సులు



నూతన వధూవరులను దీవిస్తున్న వద్దిరాజు రవిచంద్ర, తాతా మధు

ఇల్లెందు, మే 11 : రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకుడు దిండిగాల రాజేందర్ కలిసి నూతన వధూవరులు మౌనిక-వినోద్, మాధవి-సంతోష్ కుమార్‌ను ఆశీర్వదించారు. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ భర్త హరిసింగ్‌నాయక్ సోదరుడైన బానోత్ పూల్‌సింగ్- ఆశ దంపతుల ఇద్దరు కూతుర్ల వివాహం శనివారం రాత్రి టేకులపల్లి మండలం దాసుతండాలో జరిగింది. కాగా ఆదివారం అదే గ్రామంలో జరిగిన రిసెప్షన్‌లో నాయకులు హాజరై అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు.

## మూగజీవాల ఆకలి తీర్చిన నేతలు



కోతులకు అరటిపండ్లు అందజేస్తున్న వద్దిరాజు, తాతా మధు

ఇల్లెందు, మే 11: వేసవికాలంలో సరైన ఆహారం దొరకక ఆకలితో అలమటిస్తున్న మూగజీవులకు(కోతులు) రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు తాతా మధుసూదన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగాల రాజేందర్ అరటిపండ్లు అందించారు. ఆదివారం ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ ఇంట్లో వివాహ వేడుకకు వెళ్తున్న క్రమంలో ఇల్లెందు నుంచి టేకులపల్లి ఆరోమైలు వద్ద రోడ్డు పక్కన ఉన్న కోతులకు ఎంపీ రవిచంద్ర తన కారులో తీసుకెళ్లిన అరటిపండ్లు, పుచ్చకాయలు, నీళ్లు అందించి వాటి ఆకలి, దాహార్తిని తీర్చారు.

## మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య

పాల్వంచ రూరల్, మే 11: మద్యానికి బానిసగా మారిన యువకుడు.. పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని రేగులగూడెం గ్రామస్తుడు ముక్కటి సంతోష్(24) అప్పుడప్పుడు మాత్రమే కూలీ పనులకు వెళుతుండేవాడు. అతడి తల్లి నెల కిందట చనిపోయింది. అప్పటి నుంచి పనికి వెళ్లడం పూర్తిగా మానేసి, మద్యానికి బానిసగా మారాడు. ఈ నెల 10వ తేదీ సాయంత్రం బయట మద్యం తాగి ఇంటికి వచ్చాడు. అదే మత్తులో, ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితికి చేరుకున్న అతడిని తండ్రి మల్లయ్య గమనించి, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాడు. సంతోష్ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు. అతడి సోదరి రజిత ఫిర్యాదుతో రూరల్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుపుతున్నారు.


## అరుణాచలంలో యువకుడి హఠాన్మరణం



రాకేష్ (ఫైల్)

జూలూరుపాడు, మే 11: జూలూరుపాడు గ్రామస్తుడైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తెలికిచర్ల రాకేష్(33) అరుణాచలంలో గుండెపోటుతో మృతిచెందాడు. అతడి కుటుంబీకులు తెలిపిన వివరాలు.. జూలూరుపాడుకు చెందిన రాకేష్, హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. రెండు రోజుల కిందట జూలూరుపాడు వచ్చాడు. తల్లి భవానిని తీసుకుని దైవ దర్శనానికి అరుణాచలం వెళ్లాడు. తల్లీకొడుకు కలిసి గిరి ప్రదక్షిణ చేశారు. స్వామి వారిని దర్శించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా రాకేష్‌కు గుండె నొప్పి వచ్చింది. ఆ విషయాన్ని తల్లితో చెప్పాడు. ఆమె వెంటనే స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే అతడు మృతి చెందాడు. అతడి తండ్రి మధుకుమార్ శర్మ.. మండలంలోని పాపకొల్లు ఉమాసోమలింగేశ్వర స్వామి దేవాలయంలో పురోహితుడిగా పనిచేస్తున్నాడు. రాకేష్‌కు భార్య శ్వేత, కుమార్తె శాన్వి, కుమారుడు శ్రీహాన్ ఉన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



ధరావత్ సుక్కో (ఫైల్)

టేకులపల్లి, మే11: ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రేగులతండాలో ఆదివారం చోటు చేసుకున్నది. టేకులపల్లి ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. దాస్‌తండా గ్రామ పంచాయతీ రేగులతండా గ్రామానికి చెందిన ధరావత్ సుక్కో(45) మద్యానికి బానిసై ప్రతిరోజూ తన భార్య, పిల్లలతో గొడవపడేవాడు. శనివారం రాత్రి 10గంటల సమయంలో సుక్కో మద్యం తాగి ఇంటికి వచ్చి గొడవపడిన అనంతరం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి చెల్లి బానోత్ బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అశ్వారావుపేట, మే 11: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడకు చెందిన నామాల బాబ్జీ(31), అశ్వారావుపేట పట్టణం నందమూరి నగర్‌లో నివాసముంటున్న సోదరి క్రాంతి రేఖను ఇంటికి తీసుకెళ్లేందుకు శనివారం ద్విచక్ర వాహనంపై వచ్చాడు. బావ పవన్‌తో కలిసి ఆదివారం ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. నందమూరి నగర్ వద్ద వీరి వాహనానని ఎదురుగా వచ్చిన డీసీఎం వ్యాన్ ఢీకొంది. బాబ్జీ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన బావ పవన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి కుటుంబీకులు తీసుకెళ్లారు. బాబ్జీ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతడి కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై యయాతి రాజు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616